క్లుప్తంగా

జవహర్‌లాల్ నెహ్రూకు నివాళి



నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ : భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతిని సోమవారం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ భవితకు పునాదులు వేసిన గొప్ప దార్శనికుడు నెహ్రూ అన్నారు. అనంతరం దేశానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిరాజ్‌ఖాన్, ముక్కమళ్ల వెంకటయ్యగౌడ్, హన్మంతు వెంకటేష్‌గౌడ్, మారుపాకుల సురేష్‌గౌడ్, బాలు, కొర్ర రాంసింగ్, బిక్కునాయక్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని రంగుండ్ల గ్రామానికి చెందిన వీల్‌చైర్ క్రికెటర్ ధరావత్ సురేష్‌నాయక్ తమిళనాడులోని పారాస్పోర్ట్స్ సెంటర్‌లో నేషన్ వీల్‌చైర్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆడుతున్న అతడు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడు. ఈ విషయం తెలసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాందురంగారెడ్డి సోమవారం ఆర్థిక సాయం అందజేశారు. సురేష్‌నాయక్‌ను ఆదర్శంగా తీసుకొని యువత క్రీడల్లో ముందుకు రావాలని ఆయన సూచించారు. అలాగే మండలంలోని యల్లాపురం తండాకు చెందిన ధరావత్ కస్నా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, తిరుమలగనాథ స్వామి ఆలయ చైర్మన్ బుర్రి రాంరెడ్డి, నారాయణరెడ్డి, జయంత్‌రెడ్డి, కరీం, దేవు, రవి, లాలు, ముని, మంజి, రాజు, సర్మన్, సైదా, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వరాభిషేకం



ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కళాకారులు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని ఎస్‌పీఆర్ డీజీ పాఠశాలలో మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత, ప్రముఖ సిని నటుడు ఎన్‌టీఆర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం సినీ స్వరాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గాయని, గాయకులు ఎన్టీఆర్ నటించిన చిత్రాల నుంచి పాటలను పాడి మెప్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మునీర్, ముసా అలీఖాన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఈ విధంగా కళాకారులు ముందుకు వచ్చి కొత్త ధనం తీసుకురావడం అభినందనీయమన్నారు. అనంతరం డాక్టరేట్ పొందిన డాక్టర్ మునీర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ సైదులు, సాంకేతిక విభాగం అధ్యక్షులు నాగేందర్, నిర్వాహకులు జకినాలపల్లి శ్రీనివాస్‌చారి, సుదర్శన్, ఎం. సత్యనారాయణ, ఏలే సత్యనారాయణ, గాయకులు వెంకటేశ్వర్లు, అబ్రహం, సరస్వతి, మౌనిక, సుజాత, సరిత, రజిత, పరమేశ్వరీ, గుంటూరు సత్యనారాయణచారి, మురళి, కిషన్‌రావు, శ్రీనివాస్, సైదాచారి పాల్గొన్నారు.

ప్రశాంతంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్



దేవరకొండ : బాలికల పాఠశాలలో ఓటు వేసేందుకు బారులుదీరిన ఓటర్లు



తిరుమలగిరిలో బారులుదీరిన పట్టభద్రులు

మిర్యాలగూడ : నియోజకవర్గంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో 75శాతం పోలింగ్ నమోదైంది. మిర్యాలగూడ నియోజకవర్గంలో మొత్తం 24,320 ఓట్లు ఉండగా 17806 ఓట్లు నమోదయ్యాయి. అందులో 11,652 పురుషులు, 6154 మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మిర్యాలగూడ పట్టణ, మండల పరిధిలో 9756 ఓట్లు ఉండగా 7342 ఓట్లు పోల్ అయ్యాయని, 73శాతం పోలింగ్ నమోదు అయిందన్నారు. కాగా మాడ్గులపల్లి మండలంలో 79.81శాతం, దామరచర్ల మండలంలో 75.60శాతం, అడవిదేవులపల్లిలో 72శాతం, వేములపల్లి మండలంలో 74.02 శాతం పోలింగ్ నమోదు అయింది. మొత్తంగా మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా 75శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. మిర్యాలగూడలోని ఆయా పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఓటింగ్ సరళిని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను కలిసి సూచనలు చేశారు. పట్టణంలోని నాగార్జున డిగ్రీ కళాశాలలోని పోలింగ్ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, ఆయన కుమారుడు నల్లమోతు సిద్ధార్థ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అదేవిధంగా బకల్‌వాడీ స్కూల్‌లోని పోలింగ్ కేంద్రాల్లో మాజీ జెడ్పీ చైర్మన్ సీడి.రవికుమార్ ఓటును వేశారు.

దేవరకొండ : దేవరకొండ డివిజన్‌లో సోమవారం పట్టభద్రుల ఉప ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం పోలింగ్ బూత్‌ల వద్ద 4గంటల లోపు క్యూలైన్‌లో వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. దేవరకొండ డివిజన్ పరిధిలో గల 9 మండలాల్లో మొత్తం 11వేల 626మంది ఓటర్లు ఉండగా వీరిలో 8వేల63మంది పురుషులు,3వేల 563మంది మహిళలు ఉన్నారు.కాగా 8వేల 554 మంది.పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోగా వీరిలో6వేల55 మంది పురుషులు,2వేల 497 మంది మహిళలు ఉన్నారు.దీంతో డివిజన్ పరిధిలో 73.56.శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ దేవరకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ నెం.592 లో తన ఓటు హక్కు వినియోగించుకోగా, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పోలింగ్ బూత్ నెం.593లో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

1623మంది ఓటు హక్కు వినియోగం

హాలియా : సాగర్ నియోజకవర్గంలో సోమవారం నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎలాంటి ఆవాఛనీయ సంఘటనలు జరుగకుండా పట్టభద్రులు తమ ఓటు హక్కును సాఫీగా వినియోగించుకున్నారు. అనుముల మండల వ్యాప్తంగా మొత్తం 2200 మంది ఓటర్ల ఉండగా 1623 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనుముల మండల వ్యాప్తంగా 73.77 శాతం పోలింగ్ నమోదైంది. హాలియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌తో పాటు అనుముల మండల ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

చింతపల్లి : మండల కేంద్రంలోని ఆదర్శ మోడల్ పాఠశాలలో సోమవారం వరంగల్, ఖమ్మం,నల్లగొండ పట్టభద్రుల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పాఠశాలలో రెండు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయగా బూత్‌నంబర్ 558లో 80 శాతం పోలింగ్, బూత్ నంబర్ 589లో 77 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికల సరళిని దేవరకొండ ఆర్డీవో శ్రీరాములు, తహసీల్దార్ విజయ్‌కుమార్‌లు పర్యవేక్షించారు. కాగా ఓటింగ్ సరళిని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌లు వేర్వేరుగా పరిశీలించారు.

పోలింగ్ సరళి పరిశీలన

పెద్దఅడిశర్లపల్లి : పట్టభద్రుల ఉప ఎన్నికలు సోమవారం ఉమ్మడి పెద్దఅడిశర్లపల్లి మండలంలో ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 889 ఓట్లు ఉండగా 657 ఓట్లు పోలవ్వగా, గుడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో మొత్తం 397 ఓట్లు ఉండగా 305 ఓట్లు పోలయ్యాయి. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఉమ్మడి మండలంలోని రెండు పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ సరళిని పరిశీలించారు . ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఛోటు చేసుకోకుండా గుడిపల్లి ఎస్ఐ నర్సింహులు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

డిండి : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా మండలంలో మొత్తం 1432 ఓటర్లకుగాను 973 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 67.95 శాతం పోలింగ్ నమోదైనట్లు తహసీల్దార్ ఎస్.తిర్పతయ్య తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పోలింగ్ బూత్ వద్ద దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మనోహర్‌రెడ్డి డిండిలోని పోలింగ్ బూత్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

త్రిపురారం : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాల్లో పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 1978 ఓట్లకు 1440 ఓట్లు పోల్ కావడంతో 72.80 శాతం నమోదు అయ్యింది. పోలింగ్ సందర్భంగా స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ పూర్ణచందర్ పోలింగ్ సరళిని పరిశీలించారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): పట్టభద్రుల ఉప ఎన్నిక సోమవారం ప్రశాంతంగా ముగిసింది. తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి పట్టభద్రులు ఉదయం ఎనిమిది గంటల నుంచే క్యూ లైన్లో బారులుదీరారు. సాయంత్రం నాలుగు గంటల తరువాత కూడా ఓటర్లు క్యూలైన్లో నిల్చున్నారు. మండల వ్యాప్తంగా 65.98 శాతం పోలింగ్ శాతం నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ బూత్ నంబర్ 529లో ఎమ్మెల్సీ కోటిరెడ్డి తన కుమారుడు అజిత్‌రెడ్డితో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు.



కొండమల్లేపల్లి : పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ జె.శ్రీనివాస్



మాడుగులపల్లిలో..

నిడమనూరు : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లలో 1403 మంది ఓటర్లు సోమవారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రెండు పోలింగ్ భూత్‌ల పరిదిలో 1898 మంది పట్టభద్రుల ఓటర్లు ఉండగా 1403 ఓట్లు పోల్ అయ్యినట్లు తహసీల్దార్ కృష్ణయ్య తెలిపారు.

పెద్దవూర: మండలంలో సోమవారం నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో 70.25 శాతం ఓటింగ్ నమోదైనట్లు తహసీల్దార్ ఎస్.సరోజ తెలిపారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లోని ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 1338 ఓట్లకు గాను 963 ఓట్లు, నాగార్జునసాగర్‌లో 733 ఓట్లకు గాను 492 ఓట్లు పోలైనట్లు తెలిపారు. వీనిలో పెద్దవూర పోలింగ్ కేంద్రంలో 693 మంది పురుషులు, 270 మంది మహిళలు, నాగార్జునసాగర్ పోలింగ్ కేంద్రంలో 271 మంది పురుషులు, 221 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో మొత్తం 2071 పట్టభద్రుల ఓట్లకు గాను 1455 ఓట్లు పోలైనట్లు తెలిపారు. పెద్దవూర పోలింగ్ కేంద్రంలో మాజీ ఎమ్మెల్సీ తేరా చిన్నపురెడ్డి, మాజీ జెడ్పీటీసీ కర్నాటి లింగారెడ్డి లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

గుర్రంపోడు : గుర్రంపోడు మండలకేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో 76 శాతం పోలింగ్ నమోదైంది. 1426 మంది పట్టభద్రల ఓటర్లకుగాను 1089 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ శ్రీనివాసులు పర్యవేక్షించారు. జెడ్పీటీసీ దంపతులు గాలి సరితా రవికుమార్ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మాడుగులపల్లి : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ మండల కేంద్రంలో సోమవారం ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని మొత్తం 1,437 మంది ఓటర్లు ఉండగా.. మాడుగులపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీరిలో 793 మంది పురుషులు, 354 మంది మహిళలు ఉన్నారు. 79.81 శాతం పోలింగ్ శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ బూత్ 506లో సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఓటు వేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఎస్ఐ శోభన్‌బాబు సిబ్బందితో కలిసి పటిష్ట బందోబస్తు నిర్వహించారు

పోలింగ్ కేంద్రాల పరిశీలన .

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ బూత్‌ను అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములుతో కలిసి సందర్శించి ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. కాగా కొండమల్లేపల్లిలోని పోలింగ్ బూత్‌లో మొత్తం 1156 ఓట్లకు గాను 834 ఓట్లు పోలవ్వగా 72.14 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు.

చందంపేట : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక చందంపేట, నేరెడుగొమ్ము మండలాల్లో ప్రశాంతంగా జరిగింది. చందంపేటలోని ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మొత్తం 1022 ఓట్లకు గాను 772 ఓట్లు పోలయ్యాయి. అలాగే నేరెడుగొమ్ములోని మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 639ఓట్లకు గాను 446 ఓట్లు పోలయ్యాని అధికారులు తెలిపారు. చందంపేటలోని పోలింగ్ కేంద్రాన్ని దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ నజీర్, కార్యదర్శి మల్లిఖార్జున్‌రెడ్డి ఉన్నారు.



దేవరకొండలో ఓటు వేసిన మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్



హాలియా : ఓటు వేస్తున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్



మిర్యాలగూడ : బకల్‌వాడీ పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ పూర్ణచందర్‌రావు





ఓటు వేసిన మాజీ జెడ్పీ చైర్మన్ సీడీ.రవికుమార్, తేరా చిన్నపరెడ్డి



తిరుమలగిరిలో ఓటు హక్కు వినియోగించుకున్న పట్టభద్రులతో ఎమ్మెల్సీ





ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి, హాలియా ఎంపీపీ సుమతిపురుషోత్తం



దేవరకొండ : బ్యాలెట్ బాక్స్‌లను నల్లగొండకు తరలిస్తున్న అధికారులు



మిర్యాలగూడ : కార్యకర్తలను ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకుంటున్న మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి



డిండి : ఓటు వేసిన బీజేపీ నాయకుడు మనోహర్‌రెడ్డి



నిడమనూరు : ఓటు వేసిన డీఎస్పీ వేణుగోపాల్‌రెడ్డి



చందంపేట : ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీపీ, వైస్ ఎంపీపీ



కొండమల్లేపల్లి : ఓటు వేసేందుకు బారులుదీరిన పట్టభద్రులు



మాడుగులపల్లిలో ఓటు వేసిన పట్టభద్రులు

ద్రోణాచారికి విశ్వకర్మ లెజెండ్రీ అవార్డు



విశ్వకర్మ లెజెండ్రీ అవార్డు అందుకుంటున్న ద్రోణాచారి

మిర్యాలగూడ అర్బన్ : వివిధ రంగాల్లో రాణిస్తున్న కవులు, కళాకారులు, పురోహితులకు విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో అందజేసే విశ్వకర్మ లెజెండ్రీ అవార్డుకు మిర్యాలగూడ మండలం గోగువారిగూడెంకు చెందిన గ్రామీణ వైద్యులు బందన కంటి ద్రోణాచారి ఎంపికయ్యారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫౌండర్ పుష్పగిరి, గాయత్రి పీఠాధిపతి కాత్యానంద, జీహెచ్ఎంసీ అదనపు కలెక్టర్ సత్యనారాయణ నుంచి అవార్డు అందుకున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో రోగులకు విశిష్ట సేవలు అందిస్తున్న తన సేవను గుర్తించి ఈ అవార్డు అందించిన విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

రిజర్వేషన్ల తగ్గింపుపై ప్రభుత్వం స్పందించాలి

మిర్యాలగూడ టౌన్ : రిజర్వేషన్ల తగ్గింపుపై ప్రభుత్వం స్పందించాలని కోరుతూ సోమవారం బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయంలో డీఏఓకు వినతిపత్రం అందజేశారు. గిరిజనుల 10శాతం రిజర్వేషన్ల అమలుపై కొంత మంది గ్రూప్–1 అభ్యర్థులు కోర్టుకు వెళ్లడంతో గిరిజనులకు న్యాయం చేయాలని కోర్టు సూచించినట్లు ఆ పత్రంలో వివరించారు. వినతి పత్రాన్ని అందజేసిన వారిలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు మక్లానాయక్, జైత్రంనాయక్, సీతారాం నాయక్, బాలు, వెంకన్న, దాస్యనాయక్, సురేష్, వెంకన్న, శశిధర్, నరేష్ తదితరులున్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్న బాలునాయక్

దేవరకొండ : క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. సోమవారం దేవరకొండలో ఎంకేఆర్‌నగర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవరకొండ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేవరకొండ ప్రాంతానికి చెందిన యువత జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. నేటి యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలతో దేహధారుడ్యం సైతం పెంపొందుతుందన్నారు. వచ్చే నెల మూడవ తేదీ వరకు ఈ టోర్నమెంట్ కొనసాగనున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సిరాజ్‌ఖాన్, హన్మంతు సాయిచంద్ర, శశి పాల్గొన్నారు.

గాలి వాన బీభత్సం





గాలివానకు నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్

పెద్దవూర: మండలంలో ఆదివారం సాయంత్రం గాలివాన బీభత్సంతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు, విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. మండలంలోని లింగంపల్లి, తుమ్మచెట్టుతండాలలో రెండు 11కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, 7 విద్యుత్ స్తంభాలు కూలిపోయినట్లు ట్రాన్స్‌కో ఏఈ బి.దాసయ్య సోమవారం తెలిపారు. దీంతో లింగంపల్లి–చింతపల్లి రోడ్డులో గాలివానకు విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో విద్యుత్ తీగలన్నీ రైతుల పండ్ల తోటలు, వ్యవసాయ పొలాలు, రోడ్డుపై పడిపోయాయి. వీటిని సోమవారం తొలగించి నూతన స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్‌ను పునరుద్ధరించినట్లు తెలిపారు. పలు చోట్ల చెట్లు విరిగిపోయాయి.

కొనసాగిన భాగవత సప్తాహం

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని రామగిరి అక్కినేపల్లి శ్రీదేవి లక్ష్మణరావు నివాసంలో నాలుగో రోజు భాగవత సప్తాహం కొనసాగింది. సోమవారం పెరుమాళ్ల చందన అలంకరణ కార్యక్రమంలో 150 మంది భక్తులు ఇష్టాగోష్ఠిలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అక్కినేపల్లి శ్రీదేవి, లక్ష్మణరావు, రాఘవాచార్యులు, గోపాల కృష్ణమాచార్యులు, రామ రంగాచార్యులు, సీతారామానుజచార్యులు, వేదాంతం రామకృష్ణమాచార్యులు పాల్గొన్నారు.